కె. రామలక్ష్మి

# పెళ్లి

(నవల)



# పెళ్ళి

(నవల)

రచన

**కె. రామలక్ష్మి**

ప్రచురణ :

**స్త్రీ శక్తి ప్రచురణలు**

304, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్

ఓల్డు ఆర్.టి.ఎ. రోడ్, ఆస్మాన్‌ఘుడ్

న్యూ మలక్‌పేట, హైదరాబాద్–500 036

ఫోన్ : 91-040-24162885

**పెళ్ళి** (నవల)
© కె. రామలక్ష్మి

మొదటి ముద్రణ : 2013

వెల : **రూ. 90/-**

ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
విజ్ఞాన్ భవన్, బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ - 500001.

కవర్ డిజైన్ :
**బాపు**

ప్రింటర్స్

# అంకితం

వాసంతి, కవిత, త్రివేణిల కోసం
ప్రేమతో
మమ్మీ

**కె. రామలక్ష్మి**

# ఒక్కమాట

నేను తెలుగులో రచన ప్రారంభించిన కొత్తలో చిన్న చిన్న కథలు రాశాను. ఒక సాయంత్రం శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు చూడవచ్చి 'ఈ గాజులు తొడిగించుకునే కథలు ఎన్ని రాసినా ఒకటే. ఇవి తగ్గించి కొత్త పంథా తొక్కితే బాగుంటుందేమో ఆలోచించు" అన్నారు. మల్లాదివారు పత్రికలలో అచ్చయ్యే కథలన్నీ చదివేవారు. సీరియల్స్ కూడా చదివేవారు! చర్చించేవారు!! "నేను కొత్తగా రాశాననుకొన్నది – ఇంకొకరిలా రాశానని అనరా!" అని అడిగాను. నా ఉద్దేశ్యం కాంతం కథల్లా యింకోవిధంగా నో అనరా అని. నీ తరం వేరు, ప్రయత్నించు అన్నారు. అప్పుడే నేను తొలిసారిగా పార్వతీ కృష్ణమూర్తిల పాత్రలని అనుకున్నాను. ఈతరం చదువుకున్న పిల్లల మనస్తత్వాలూ, సరదాలూ, కోపతాపాలూ, ప్రేమలూ, ప్రణయ కలహాలూ, పెళ్లి, అసూయలు, పిల్లల పెంపకంలో – ఇద్దరి బాధ్యతలూ ఇలా చిన్న కథలూ, స్కెచెస్ రాయడం ప్రారంభించాను. అవి రెండు మూడు చదివాక – "ఇప్పుడు నువ్వు దారి కనిపెట్టావు. ఇవి రాయి. చూడముచ్చటైన జంట కావడమే కాదు. కుర్ర పఠితల మనసుని తాకుతారు" అని ఆశీర్వదించారు. నేను వారికి కృతజ్ఞురాలినే కాదు, ఋణపడివున్నాను. నాకీ మార్పుని సూచించి వుండకపోతే ప్రేమలు, పెళ్లిళ్లు, ఆత్మహత్యలు, లేచిపోవడాలు, పగిలిన హృదయాలు అంటూ రాస్తూ ఉండేదాన్నేమో. ఒక వ్యక్తిత్వం గల పాత్ర పార్వతిది. ఆవేశం, ఆవేదన, అనురాగం, ఆనందం – అన్నీ ఎక్కువే. నాకు ఇష్టం.

ఇక నా రచనా వ్యాసంగం కూడా ముగింపు దశకు చేరుతోంది. ఈ పాత్రలతో కథలే రాశాను గానీ చిన్నదైనా నవల రాయలేదు. అందుకే యీ "పెళ్లి" రాశాను. ఇది 'స్వప్న' మాసపత్రికలో సీరియల్ అయింది. చదువరులు ఆనందం, ఆవేదనా కూడా వ్యక్తపరిచారు. కాని – యీ జీవితానికి ముగింపు తప్పదు. అలాంటి సమయంలో బాధ్యతలు వుండిపోతే – మిగిలిపోయినవారు పూర్తిచేయక తప్పదు కదా! ఆడదానికి – కష్టాన్ని ఎదుర్కొనే ధైర్యం వున్నట్టు మగవాళ్లకి వుండదనుకుంటాను. అందుకే – పార్వతిని మిగిల్చాను... ఆమె ప్రేమతో అంతులేని భారం, ఆనందంగా మోసింది కదా! అది చెప్పాలని.

ఎప్పటిలాగే నాకు చాలా యిష్టమైన ఈ నవలకి ముఖచిత్రం బాపుగారు వేశారు. నా రచనలకు వారి ముఖచిత్రం ముఖ్యమైన అలంకారంగా భావిస్తాను. దీనికి వేసిన రెండు చిత్రాలు ప్రేమ నాణెం రెండు ముఖాలనూ చూపిస్తున్నాయి. ఈ కథకి వ్యాఖ్యానంలా వుంటాయి యీ చిత్రాలు. వారి ఋణం నేనెప్పుడూ తీర్చుకోలేను. కృతజ్ఞురాలిగా వుండడం మినహా. వారు అంతటి ఆత్మీయులు ఆరుద్రకూ, నాకూ. నా ఈ నవలను పఠితలు కూడా చదివి ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

హైదరాబాదు
2013

**కె. రామలక్ష్మి**

# పెళ్ళి

**జూ**న్ నెల ప్రారంభం నుంచే మనుషులని పేలాల్లాగా వేయించేస్తోంది మద్రాసు పట్నం ఎండ. ఎటు చూసినా ఎండమావిని చూసిన భ్రమ కల్గుతోంది. కాని పార్వతి మనస్సు ఆలోచనల కడలిలో కొట్టుకుంటోంది. ఉదయం నుంచీ కృష్ణమూర్తికి బాగులేదు. ఒళ్లు కూడా బాగా నీరు పట్టినట్టనిపించసాగింది. బెంగ కృంగ తీస్తూన్నా... చేయవలసిన పనులు చేస్తూనే వుంది. డాక్టర్ గారికి ఫోన్ చేయవద్దని– "వద్దు నేనెక్కడికీ రాను ఇలా నా దగ్గర కూర్చో... వెళ్లపోకు" అంటూ చేయిపట్టుకున్నాడు. అతని దగ్గరిగా కూర్చుని తలరాస్తూ వుంది. 'జుట్టు నెరవలేదు. కాస్తైనా ఊడిపోలేదు' అనుకుంది.

'బాగా చల్లపడ్డాక వెడదాం. ఇక్కడి కంటే విశ్రాంతిగా వుంటుంది. డాక్టరుగారు కూడా వుంటారు. చూస్తూ వుంటారు" అని చెప్పింది. అతను ఫైనల్‌గా తన మాటను కాదనలేడని పార్వతి ధైర్యం. అది అతని బలహీనత. "అక్కడ ఎ.సి. బాగుంటుంది. నర్సులు అందుబాటులో వుంటారు. మనిద్దరమే– ప్రశాంతంగా– కబుర్లు చెప్పుకుందాం... ఒప్పుకోకపోతే ఎలా?"

ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. బోసిగా ఉన్న ఆమె ఉంగరపు వేలు చూసి "అమ్మేశావు కదూ?"

"మళ్ళీ కొనుక్కుంటాను."

"నాకు తెలియదనుకోకు", నీరసంగా వున్న అతని మాటకి దుఃఖం జాలి ముంచెత్తుకువచ్చాయి-పార్వతికి.

"చూడు ఆడవాళ్లకి నగలు అలంకారానికే కాదు. అవసరాలకి ఆదుకుందుకు కూడా. నేనెప్పుడేనా నగలు దిగేసుకు తిరగడం చూశావా?"

"ఆ అవసరం ఏమిటో నాకు తెలుసులే..." అంటూ ఆమె తలని తన గుండెల మీదికి లాక్కున్నాడు. "నీకు ధైర్యం ఎక్కువ. నీకు నమ్మకం కూడా ఎక్కువే. నీకు అన్నీ ఎక్కువే పార్వతీ. అయితే నీతో వచ్చిన చిక్కు. ఓటమిని అంగీకరించవు. తుదిదాకా పోరాటం సాగించాలనుకుంటావు. పట్టువిడుపులు వుండాలి పార్వతీ... ఇప్పటికే నువ్వు ఎంతగా అలసిపోయావో నాకు తెలుసు... నీది మరీ మొండితనం" అన్నాడు-ఆమె తలపై రాస్తూ. చాలా అనురాగం ప్రేమ, పిచ్చినమ్మకం, తెలిసిన వాడిలాగా అంటున్న అతని పెదవులని తన వేలితో సుతారంగా మూసి మాటలు ఆపింది. కొన్ని క్షణాలసేపు వారి మధ్య నిశ్శబ్దం ఆవరించింది. చివరికి పార్వతే తలపైకెత్తి లేచి కూర్చుంటూ అడిగింది.

"నేనంటే నీకు ఎంత యిష్టమో నాకు తెలుసు. మన పిల్లలకి తెలుసు. మన మిత్రులకి తెలుసు. చుట్టాల సంగతి చెప్పనక్కర్లేదు. నీ లోకంలో నేను తప్పించి యింకెవరూ వుండరని ఎన్ని సార్లన్నారు? నువ్వెన్ని సార్లు అన్నావు? నా మాట ఈ ఒక్కసారికి విను. బాగా చల్లబడ్డాక వెడదాం. ఒక్కసారి డాక్టరుగారిని చూడనీ. రెండు రోజులు వారి పర్యవేక్షణలో ప్రశాంతంగా వుందాం. ఒప్పుకో" బ్రతిమాలుతున్నట్టు అంటున్న ఆమె గొంతులో అప్పుడు గాని- చిన్న దుఃఖపు జీర కృష్ణమూర్తి గుర్తించపోలేదు.

"ఏం మాట్లాడవేం కృష్ణా."

"ఏం మాట్లాడను? నిన్ను కాదనలేను. అది నీకు తెలుసు. కానీ... భవిష్యత్తు ఎవడు వూహించాడు కనుక" నవ్వీనవ్వని చిన్న నవ్వు నవ్వాడు.

"అయితే ఒప్పుకున్నట్టే కదూ!" ఎంతో సరదాగా అంది పార్వతి.

"నువ్వొట్టి అల్ప సంతోషివి పార్వతీ" అన్నాడు.

"ఉండు కొంచెం ఏర్పాట్లు చేసి వస్తా" లేవబోయింది.

"అయితే ఒక కండిషన్" నెమ్మదిగా అన్నాడు.

ముఖంలో అప్పుడే నిరుత్సాహం ఆవరిస్తూండగా... నీరసంగా అడిగింది "ఏమిటి?" అని. "నువ్వు నాకిచ్చిన మాట ఎప్పుడూ తప్పలేదు. నేనే ఒకటి రెండు సార్లు మాట తప్పానేమో. నాకు తెలుసు. నువ్వు ముందుగానే డాక్టరు గారికి చెప్పాలి."

"ఏమని?"

"నా శరీరానికి ఏ మిషనులూ తగిలించవద్దని. కృత్రిమ పరికరాలు అమర్చి నన్ను ఇబ్బంది పెట్టవద్దని... నాకు తెలుసు రెడ్డిగారు సరే సరే అని తలూపి-తను చేయదల్చుకున్నది చేయడం ప్రారంభిస్తారు. అందుకే నువ్వు మాట యివ్వాలి" కళ్లు మూసుకున్నాడు. "ఇంక మాట్లాడకు కృష్ణా. నే చెప్తాగా" అంది.

"నువ్వు డాక్టరుగారితో నోటి మాటగా చెప్తావు. అది కాదు. చేర్చేటప్పుడు నింపే ఫారమ్‌లో నువ్వు స్పష్టంగా రాసి సంతకం చెయ్యి. అప్పుడే వింటారు. సరేనా?"

"ఊపిరాడడం లేదని వెంటిలేటర్ అంటాడు కనీసం నీతో మాట్లాడుకుందుకే నా అవకాశం వుండదు. ఇంకోటి ఇంకోటి అంటాడు. నాకు అవేం వద్దు. నన్నిలా విశ్రాంతిగా వుండనివ్వాలి. అంతే" అన్నాడు. పార్వతి మాట్లాడలేకపోయింది.. ఆమె మౌనంగా ఉండి పోవడంతో ఆమె చేయి తన చేతిలోకి తీసుకున్నాడు కృష్ణమూర్తి. "ఏమిటి ఆలోచిస్తున్నావు?" అడిగాడు.

తన మౌనాన్ని అపార్థం చేసుకుంటాడేమోనని పార్వతి అంది "అది ప్రమాదం కదా!"

"ఏం కాదు. వాటి కంటే- యీ స్థితే నయం."

"ప్రయత్నం తప్పు కాదుకదా" కాస్త అనుమానంగా కాస్త స్వగతంగా అంది పార్వతి.

"చూశావా! బానిసని బోనులో పడేసి పులిని వదిలినట్టు..." పార్వతి చేయి అతను మాట్లాడకుండా అడ్డుపెట్టింది.

"రాస్తాను. నువ్వు కోరుకున్నట్టే చేస్తాను"

"సరే నేను కోరుకుంటే– నాకు ఇష్టం లేని పనిని చేయకూడదు."

"రాస్తాను. నువ్వు కోరుకున్నట్టే చేస్తాను. నువ్వుకోలుకోవడమే నాకు కావలసింది".

"అది దైవాధీనం పార్వతీ... నీ కోసం ఆస్పత్రికి వస్తున్నా. నేకోరుకున్నట్టు నువ్వు– నాకిష్టం లేనిది డాక్టరు చేయకుండా చూడడం నీ పని. నీ గ్యారంటీ" అన్నాడు.

"సరే కృష్ణా. నీ యిష్టానికి వ్యతిరేకంగా నేనేమీ చెయ్యనివ్వను... నువ్వు ప్రశాంతంగా వుండడమే నాకు కావలసినది. చల్లని రూంలో చక్కగా మాట్లాడుకుంటూ గడుపుదాం" అంది పార్వతి తన భయాన్ని బెంగని కనపడనివ్వకుండా.

"పార్వతీ, మనం ఒక పెద్దమనిషి పోయినప్పుడు చూడ్డానికి వెళ్లాం– జ్ఞాపకం వుందా?"

"అదెందుకిప్పుడు?"

"చెప్తున్నా. అక్కడ ఎంత దయినీయమైన వాతావరణం చూశామో మరచిపోయావా? ప్రాణం పోయింది కదా అని శవాన్ని అంత దారుణంగా చూడడం ఘోరం కదూ?.. అబ్బ!" జ్ఞాపకం చేసుకున్నట్టు క్షణం ఆగాడు–

"ఎప్పుడూ మనసుని మత్తెక్కించే పువ్వులూ అగరువత్తులూ... అక్కడ ఎంత వికృతం అయిన వాసనలు వెదజల్లాయి? జ్ఞాపకం వుందా. చుట్టూ పెట్టిన ఐసు కరిగి నీరైపోయి పారుతూ వుంటే పాత గుడ్డలతో తుడిచి బక్కెట్టులోకి

పిండి బయట పోయడం... ఎవరి గోల వారిదే. ఎవరి కబుర్లు వాళ్లవే. లోపల పెడబొబ్బలు. అది దుఃఖం కాదు బాధ కాదు పార్వతీ... దుఃఖం చాలా మౌనంగా రోదిస్తుంది. మాటలు పెగలవు కదూ పార్వతీ"– ఆమె ముఖంలోకి చూస్తూ ఆగాడు కృష్ణమూర్తి.

"అవన్నీ ఇప్పుడెందుకు కృష్ణా. ఎవరి కష్టాలు వారివే. ఎవరి బాధ వారిదే. అది వారి  వారి ధోరణిలోనే ప్రదర్శించుతారు. మనం ఏం చేయలేని పరిస్థితి!" బాధగానే అంది పార్వతి.

"నాకు అవేం వద్దు పార్వతీ, అస్సలు వద్దు. అందరికీ తెలిసే లోపలే– నేను... యీ కృష్ణమూర్తి సైలెంట్‌గా గర్వంగా పోవాలి. సగౌరవంగా పోవాలి...అది– నువ్వే చెయ్యాలి. నేను పోయినా నువ్వు ధైర్యం పోగొట్టుకోకూడదు. నాకు ఇచ్చిన మాట నువ్వు నిలబెట్టుకుంటావని తెలుసు. నేనంటే నీకు– ప్రాణం అని తెలుసు. చాలా గర్వం అని కూడా తెలుసు. నన్ను కించపరిచే పని ఎవరు చేసినా సహించవని తెలుసు. నిజం కదూ. నువ్వు అన్నింటికీ సిద్ధమై ఆస్పత్రికి తీసుకువెళ్లు. నువ్వక్కడ ధైర్యంగా వుండాలి. ఎవరేం చెప్పినా– నాకిచ్చిన మాట మరిచిపోకూడదమ్మాయి. మనం ఆస్పత్రికి వెడదాం. నేను అక్కడ విశ్రాంతిగా, పడుకుంటాను. నీ మాటలు హాయిగా వినాలి... ఇప్పటివే కాదు పార్వతి ఎప్పటెప్పటివో? జ్ఞాపకం వుందా. నీకో చిన్న గులకరాయి అపురూపంగా ఇచ్చాను. అది ఎన్ని వందల సంవత్సరాలు అలా కెరటాల రాపిడికీ ఇసుక రాపిడికీ రాసుకుని ఎంత నున్నగా గింజంత తయారైంది. దాన్ని నీ చేతిలో పెట్టి నప్పుడు నీ కళ్లు దాన్ని ఎలా చూశాయో నాకు ఇప్పటికీ జ్ఞాపకం. "పగుళ్లు లేకుండా దీనిలోపల యీ సన్న గీతలెలా వచ్చాయో చూశావా" అంటూ ఎంత ఆశ్చర్యపడ్డావు? దాన్నెంత భద్రంగా బ్యాగులో వేసుకున్నావు? దాన్నే కదూ నువ్వు ఉంగరం చేయించుకున్నావూ? దాన్నే కదూ నువ్వు మార్చేశావు?"

"లేదు లేదు... ఇన్ని సంవత్సరాల వాడకంతో ఆ రాయి కాస్త కదిలిపోయింది కృష్ణా. తీసి వుంచాను. చెప్పాగా మళ్లీ దాన్ని ఉంగరంలో పెట్టిస్తాను" పెట్టుకుంటానని నమ్మి అన్నట్టు అంది ప్రేమగా.

"అదీ... అలా గతంలో మనం ఎలా వున్నామో నాకు చెప్పు. నీ నోట మాటలు అందంగా పలుకుతాయి. నీ గొంతు చెప్తుంది... అవన్నీ నాకు వినాలని వుంది. నా మనస్సు ఆనందంతో మళ్లీ మళ్లీ పరవశిస్తుంది పార్వతీ... సరేనా?"

"నీకు ఎందుకు చెప్పను? నేను మరచిపోతే కదా. ముందు డాక్టరుగారికి చెప్పనీ... రూము అదీ సిద్ధం చేస్తారు..." అతని చేయి తీసి పక్కన పెడుతూ భారంగా లేచి తయారైంది.

కృష్ణమూర్తి ఎప్పుడూ ఇంత మాట్లాడడు. చావు మాటెందుకు? శవం మాటెందుకు? ఏం శంకిస్తున్నాడతను? మనసులో ఏముంది? అతని మాటని నేనెప్పుడు కాదనకల్గాను? ఎంత దెబ్బలాడుకున్నా అలిగి దూరంగా పోయిన సంఘటనలేవీ జీవితంలో లేవే!... ఎంత తగాదా పడినా 'అయిపోయిందా! అయితే – రా' అని దగ్గిరవడమే గాని ఎడముఖం పెడ ముఖం ఎప్పుడూ జ్ఞాపకం లేదు పార్వతికి. మరి? అతని మనస్సు దేన్నయినా శంకిస్తోందా... ఆలోచనల దట్టమైన పొగలోంచి హాల్లోకి వచ్చింది– ఫోన్ చెయ్యడానికి.

డాక్టరుగారు అంతా విని – 'ముందు ఎడ్మిట్ చెయ్యి తరవాత చూద్దాం, హెడ్ నర్సుకి చెప్తాలే. ముందు పార్వతీ మీరు ధైర్యంగా వుండాలి లేకుంటే అతను మరీ కృంగిపోతాడు. నో.నో ఏడవడం మానెయ్' అని ఫోను పెట్టేశాడు.

తను హాల్లోకిరాగానే మామీ అడిగారు "ఎన్న ఒత్తుకిట్టారా?" ఆత్రంగా అడిగింది.

"సాయంత్రం వెడతాం మామి. పిల్లలకి మీరే దిక్కు. రాణిని పిలవండి" అని కూర్చుండిపోయింది.

చాలా సేపు రాణీతో మాట్లాడింది పార్వతి. "అన్నని ఒదినని రమ్మని చెప్పు. ఇంట్లో వుంటారు." భారమైన గుండెలతోనే చిన్న బాగ్ సర్దింది కావలసిన వస్తువులతో. పిల్లలు కూడా సైలెంట్ అయిపోయారు. "మరేం పర్వాలేదమ్మా. రేపు మీరు వచ్చి చూద్దురు గాని, డాక్టర్ అంకుల్ కొత్త వారేం కాదు కదా?" అని ఓదార్చింది.

అంబులెన్స్ వచ్చేసరికి మంచం మీద కూర్చుని ఉన్నాడు కృష్ణమూర్తి 'కారులో కాదా? అన్నాడు' 'కాదు కృష్ణా– దీనిలో సౌకర్యంగా వుంటుంది.'

'బై బేబీస్... వచ్చి చూద్దురు గాని. అక్కడ కాంటీన్ ఐస్‌క్రీమ్ బాగుంటుంది" అంటూ స్ట్రెచ్చర్ మీద పడుకున్నాడు. ఇదేమిటీ అనలేదు– అంబులెన్సు– నిముషాల మీద గేటు దాటేసింది. బేబీ రాణీని గట్టిగా కాళ్లు కౌగిలించేసుకోడం లీలగా కనిపించింది– పార్వతికి. రద్దీ ఆట్టే లేని రోడ్డు మీది నుంచి– పోనిచ్చాడు ఆంబులెన్స్. హాస్పిటల్ కాంపౌండు లోకి రాగానే– అతన్ని తిన్నగా పైకి తీసుకువెళ్లేందుకు రెడీ చేస్తూ "మీరు ఆఫీసు ఫార్మాలిటీస్ చూసి డాక్టర్ గారితో మాట్లాడిరండి మేడమ్– హి యీజ్ ఇన్ సేఫ్ హ్యాండ్స్" అంది నర్సు.

కృష్ణమూర్తితో ఒక మాట మాట్లాడే అవకాశం చిక్కలేదు. ఎక్కడేనా కూర్చుని క్షణంపాటు గట్టిగా ఏడ్చి గుండె బరువు దించుకోవాలనివుంది. కాని దేనికీ టైమ్ లేదు. ఇక్కడి పని త్వరగా ముగించుకుని కృష్ణమూర్తి రూమ్‌కి చేరాలి.

భారంగా రిసెప్షన్ కేసి నడిచింది పార్వతి. ఒక ఫారమ్ ఆమె ముందుకు తోశాడు మేనేజర్. 'అన్నీ జాగ్రత్తగా చదవండి మేడమ్... కావలసినది నింపి సంతకం చేయండి. మేడమ్, మీరు రాగానే తన రూమ్‌కి రమ్మన్నారు డాక్టర్‌గారు. వెయిట్ చేస్తానన్నారు' చెప్పాడు.

పార్వతి జాగ్రత్తగా ఫారమ్ చదివింది. మనస్సు రాయి చేసుకుని నింపి సంతకం చేసింది. 'ఇప్పుడు ఎడ్మిషన్‌కి ఇరవై కాదు. ముప్పయి అయింది' అన్నాడు. పార్వతి పర్సులోంచి మూడు కట్టలు తీసి బల్లమీద పెట్టింది. వివరంగా లెక్కపెట్టి రసీదు రాసి యిచ్చాడు మేనేజర్.

కాళ్లు భారంగా అయి నడవనంటున్నా బలవంతంగా డాక్టరుగారి గదికేసి నడిచింది. వెనకనే నర్సు వచ్చి 'పదండి మేడమ్– మీకోసం చూస్తున్నారు డాక్టరుగారు'.

'డాక్టర్...' అంది ఆయన్ని పలకరిస్తూ.

"ప్లీజ్ కూర్చోండి. నర్స్..." ఆమె కేసి చూశారు.

చాలామంది డాక్టర్లు రెడ్డిగారి ఆస్పత్రిలో తమ ఆపరేషన్లు కూడాచేసుకుంటూ వుంటారు. అన్ని సదుపాయాలూ వుండడమే కాకుండా ఒక ఫ్లోర్‌లో నాల్గు ఆపరేషన్ థియేటర్లు – సిద్ధం చేశారు రెడ్డిగారు. అందుకే ఎప్పుడూ– డాక్టర్లు నర్సులు రోగులు– రాకపోకలతో రద్దీగానే ఉంటుంది ఆస్పత్రి.

"పేషెంట్‌కి ఏవో టెస్టులు చేస్తున్నారు డాక్టర్. మీ కోసం వస్తారు. అది చెప్పి వెళ్ళాలనే" అంది నర్సు.

"గుడ్. వెళ్లు. ఈమెను నేను తీసుకువస్తాలే–" అని నర్సుని పంపేశారు.

"ధైర్యంగా వుండండి పార్వతీ. ఇందాకనే డాక్టర్ సుబ్బారావుతో చర్చించాను. మీరు అతను ఏదో సీరియస్‌గానే ఉన్నాడని– అనుమానించారు కదూ?" అంటూ కుర్చీలో జేరపడి పార్వతి కేసి చూశారు. "మీరు చాలా వర్రీడ్‌గా కనిపిస్తున్నారు. ధైర్యంగా వుండాలి."

"ధైర్యం కాక మిగిలినదేముంది డాక్టర్ గారూ. కృష్ణకి ఆస్పత్రికి రావడమే ఇష్టం లేదు. నా మాట కాదనలేక, లక్ష కండిషన్లు పెట్టి– నాపై నమ్మకం పెట్టి వచ్చాడు. నాకు భయంగా వుంది డాక్టర్. తనకే మిషనూ అమర్చకూడదన్నాడు. అది నేను ఖచ్చితంగా రాయాలి ఎడ్మిషనప్పుడు అని అడిగాడు. నేను అదే చేశాను డాక్టర్. నేను అతనికిచ్చిన మాట తప్పలేను" అంది. "నాకు భయంగానూ వుంది. పిరికిగానూ వుంది" తనలో తను మాట్లాడుకున్నంత నెమ్మదిగా అంది పార్వతి.

"వాట్! అలా ఎందుకు రాశారు పార్వతీ. రోగి కోరికవైద్యానికి కుదరదు కదా!" ఆయన చెయ్యి పక్కనే వున్న కాలింగ్ బెల్ మీదికి వెళ్లింది.

"ఫారమ్ తీసుకురమ్మంటా. చింపేసి ఇంకొకటి రాయండి. చూడండి బాధతో రోగి అదే అంటాడు కాని డాక్టర్లు తమ ప్రయత్నం తాము చేయాలంటే అది అడ్డంకి. చేతులు కట్టేసి వైద్యం చేయడం ఎలా సాధ్యం? అవసరం అయితే" – డాక్టరు మాటకి అడ్డు వచ్చింది పార్వతి... "వద్దు డాక్టర్. నా మాట మీద నమ్మకంతో– మీ మీది స్నేహభావంతో రావడానికి సిద్ధపడ్డాడు."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pelli**

* * *